క్లుప్తంగా

క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలన

మోటకొండూర్: మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను మండల వ్యవసాయ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలో 1,255 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగిందని గుర్తించినట్లు మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత తెలిపారు. వారి వెంట ఏఈఓలు రమేష్, సంధ్య, శ్రీవాణి, రైతులు అనంతుల పాండురంగారెడ్డి, రాంరెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక


బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

గుండాల: మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాసాన్‌పల్లి సర్పంచ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు వెల్లంకి సోమ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో అధికారమే ధ్యేయంగా పనిచేయాలి

భూదాన్‌పోచంపల్లి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ కోరారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి, పిలాయిపల్లి, పెద్దగూడెం గ్రామాల్లో నిర్వహించిన పార్టీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన దేశ్‌ముఖి గ్రామానికి చెందిన ముత్యాల అనంతరెడ్డి, ముత్యాల మోహన్‌రెడ్డిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దేశ్‌ముఖి గ్రామశాఖ అధ్యక్షుడిగా దుర్గం మశ్చేందర్, ప్రధానకార్యదర్శిగా తోటకూరి యాదగిరి, పిలాయిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా బీరెడ్డి సందీప్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కొమ్మన రమేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్, జిల్లా నాయకులు మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, భారత లవకుమార్, బండారు ప్రకాశ్‌రెడ్డి, శశికళ, కె.రాఘవరెడ్డి, పడాల సతీష్, తోట శ్రీనివాస్, బందెల ఆనంద్ పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

చౌటుప్పల్ : ఎస్.లింగోటం గ్రామానికి జిల్లాస్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డు సాధించినందుకు సర్పంచ్ ఆకుల సునితశ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి భూసాని జ్యోతిలను బుధవారం పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, ఢిల్లీ మాధవరెడ్డి, బాతరాజు మహేష్, పులిగిళ్ల మల్లయ్య, ఢిల్లీ చంద్రకళ, వనం సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని 6వ వార్డులో పబ్బాల మల్లేషం ఇటీవల మృతిచెందాడు. ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబానికి బుధవారం రూ.5వేల ఆర్థికసాయం చేశారు. వారిలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మహిళా నాయకురాలు క్లోం స్వాతి తదితరులున్నారు.

రామలింగేశ్వర స్వామి కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న భక్తులు

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామంలో శ్రీభవానిరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర సంతోష, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ చైర్మన్ రామదాసు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లింగస్వామికి డాక్టరేట్



వలిగొండ: మండలంలోని గొల్లెపల్లికి చెందిన జోగు లింగస్వామి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఉదయలక్ష్మి పర్యవేక్షణలో జియోఫిజిక్స్‌లోని గ్రావిటీ అండ్ మ్యాగ్నటిక్ అంశంపై పరిశోధన పూర్తిచేసినందుకు డాక్టరేట్ అందజేసినట్లు బుధవారం ఆయన తెలిపారు. తెలిపారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరిటౌన్: కలెక్టరేట్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి తదితరులు


అడ్డగూడూరు: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ అంజయ్య


చౌటుప్పల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు


తుర్కపల్లిలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి


మోటకొండూర్: ఎంపీడీఓ కార్యాలయంలో..


యాదగిరిగుట్ట రూరల్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ..


వలిగొండ ఎంపీడీఓ కార్యాలయంలో ..


ఆలేరురూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


సంస్థాన్ నారాయణపురం ఎంపీడీఓ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి: జూలూరులో గ్రామంలో..


బీబీనగర్: బీబీనగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా తదితరులు


మోత్కూరు: బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


భువనగిరిటౌన్: నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్


రామన్నపేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రెడ్‌క్రాస్ నూతన కార్యవర్గానికి సన్మానం


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్.చారిని బుధవారం స్థానికంగా మండల సర్పంచ్‌ల ఫోరం, ధర్మాపురం, ఆరెగూడెం శ్రీకృష్ణ మాంచాలి యాదవ సహకార సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, కార్యదర్శి పేలపూడి మధు, సర్పంచ్‌లు దండబోయిన మల్లేష్, బత్తిని తిరుమలేష్, మరిపల్లి యాదయ్య, నాయకులు అండెం రాజిరెడ్డి, వర్రె శ్రీనివాస్, ఎలుగు సోమయ్య, ఉప్పల యాదయ్య , యాదవ సంఘం అధ్యక్షులు నల్ల మధు, ఉపాధ్యక్షులు ఎనుగుల మల్లయ్య, డైరెక్టర్ జటంగి రాములు, వర్రె వెంకటయ్య, వర్రె లింగయ్య, వర్రె సోమయ్య, వర్రె రాములు, జటంగి పరుశరాములు, వర్రె లింగయ్య, నర్సింహ, చిర్రబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న కిషన్‌రెడ్డి

మోత్కూరు: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సహకారంతో మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన మహేశ్వరం సాయిబాబా కుమార్తె అర్చనకు మంజూరైన రూ.33వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో కిషన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి బీజేపీ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లబోగుల వెంకటేష్, మండల శాఖ అధ్యక్షుడు రాదారపు మల్లేషం, నాయకులు గూదె మధుసూదన్, మహేందర్, యాదగిరి, పబ్బు రవి, మహేశ్వరం లిఖిత పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన సోమయ్యకు మంజూరైన రూ.1.25 లక్షల విలువ గల ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం తన నివాసంలో అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ దోనూరి జైపాల్‌రెడ్డి, ఆరుట్ల గణేష్, చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్ష

ఆలేరురూరల్: అసంపూర్తిగా నిలిచిన ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేట్ వద్ద అండర్ పాస్ సాధనకు చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం 6వ రోజుకు చేరింది. సాధన కమిటీ కోఆర్డినేటర్ బందెల సుభాష్ మాట్లాడుతూ రైల్వేట్రాక్‌కు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు నిర్మించే వరకు దీక్ష కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, సిద్దులు, క్లోం రాజు, రమేష్, మురళి, మల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సంపత్, కంతుల శంకర్, హరికృష్ణ, పత్తి రాములు, సందీప్, వెంకటేష్, సిద్దులు, శ్రీనివాస్, హరిబాబు, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు వీర హనుమాన్ విజయ యాత్ర

భువనగిరి: హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం భువనగిరి పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటలకు స్థానిక పురుమాళ్ల హనుమాన్ దేవాలయం నుంచి యాత్ర ప్రారంభమై అంజనాద్రి దేవాలయం వద్ద ముగియనుంది.

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వీరహనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అన్నదానం కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన


సర్వేల్‌లో బలగం సినిమా వీక్షిస్తున్న గ్రామస్తులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్, లచ్చమ్మగూడెం, అల్లందేవిచెర్వు గ్రామంలో బుధవారం బలగం సినిమా ప్రదర్శించారు. సర్వేల్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయగా.. లచ్చమ్మగూడెంలో సర్పంచ్ అలివేలు సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు.

వలిగొండ : మండలంలోని అరూర్ గ్రామంలో బుధవారం డీసీసీ కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సౌజన్యంతో బలగం సినిమాను ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. కార్యక్రమంలో తుమ్మల నర్సయ్య, బండారు నర్సింహ రెడ్డి, ఆవుల చంద్రకళ సత్యనారాయణ, పోలేపాక చెమ్మయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో బుధవారం గ్రామ యూత్ ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ బాలెంల త్రివేణి బలగం సినిమా ప్రదర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్టుపై బీజేపీ నిరసనలు


పోచంపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


భువనగిరి: ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నాయకులు ఎన్నం శివకుమార్, సుర్కంటి రంగారెడ్డి, నోముల గణేశ్, కృష్ణారెడ్డి, దోర్నాల సత్యం, గంజి బస్వలింగం, సుశీల, తండ రమేశ్, సాహెశ్, బస్వయ్య, వంగూరి రాజు, కర్నాటి నర్సింహ, ఏలే శ్రీనివాస్, సీత లక్ష్మణ్, వంగూరి స్వామి, ఒంటెద్దు సత్యం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో వినాయక చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రెడ్డి, నాయకులు వేముల అశోక్, పాశం భాస్కర్, మాయ దశరథ, ఉమాశంకర్‌రావు, మహమూద్ అలీ, చందా మహేందర్ గుప్తా, బలరాం పాల్గొన్నారు.

చౌటుప్పల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించగా.. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో దూడల భిక్షంగౌడ్, ఊడుగు వెంకటేశం, బాతరాజు సత్యం, పోలోజు శ్రీధర్‌బాబు, మునగాల తిరుపతిరెడ్డి, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి తదితరులు ఉన్నారు.

యాదగిరిగుట్ట: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని నిరసిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో ఆ పార్టీ నాయకులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో గుంటిపల్లి సత్యం, మహిళా జిల్లా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజమణి, జిల్లా నాయకులు కిషన్‌నాయక్, మండల ఉపాధ్యాక్షులు శారాజీ లక్ష్మయ్య, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శులు తదితరులున్నారు.

వలిగొండ: పదో తరగతి పరీక్షా పేపర్ లీక్ సాకు చూపుతూ బండి సంజయ్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వలిగొండ మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాగేల్లి సుధాకర్, బంధారపు లింగస్వామి, దాంతురి సత్తయ్య, సీలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, మైసోళ్ల మత్స్యగిరి, పద్మారెడ్డి, అమరేందర్, హరికృష్ణ, జంగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు బుధవారం ధర్నా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో వెంకటేశం, బర్ల లచ్చయ్య, గాదె కృష్ణ, తరుణి శ్రీహరి, వేణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామన్నపేట: టీఎస్‌పీఎస్సీ పేపర్‌లీక్ ఘటనను పక్కదారి పట్టించడానికి రాష్ట్రప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బుధవారం రామన్నపేటలో ఆ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణగౌడ్, శానగొండ మల్లికార్జున్, పల్లపు దుర్గయ్య, శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఆపార్టీ తుంగతుర్తి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మేకల ఇమ్మాన్యుయేల్, మండల ఉపాధ్యక్షుడు బీరుమల్లు, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.


మోటకొండూర్: రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం మోటకొండూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, మండల అధ్యక్షుడు జోరుక ఎల్లేష్, అనంతుల పాండురంగారెడ్డి, గాజుల బాలరాజు ఉన్నారు.


గుండాల: బండి సంజయ్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం గుండాల మండల కేంద్రంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, నాయకులు మదన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, నాగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాతి భిక్షపతి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున్‌రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు తదితరులున్నారు.

సంస్థాన్ నారాయణపురం: బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు బుధవారం సంస్థాన్ నారాయణపురంలో రాస్తారోకో చేశారు. వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి సూరపల్లి శివాజీ, సుర్వి రాజు, బండమీది కిరణ్, వంగరి రఘు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, దాసోజు వెంకటాచారి, గూడూరు ఇంద్రసేనారెడ్డి, నరేందర్, నర్సింహ, జంగయ్య, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.


యాదగిరిగుట్టలో రాస్తారోకో చేస్తున్న నాయకులు


చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


సంస్థాన్ నారాయణపురంలో..


మోత్కూరు: రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


ఆత్మకూరు(ఎం): రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


వలిగొండలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం


బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుండాల: పదో తరగతి పరీక్ష పేపర్లు లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బండి సంజయ్‌ను జైలుకు తరలించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం గుండాలలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి, సర్పంచ్ దార సైదులు, నాయకులు చిందం ప్రకాష్, రాంమల్లు, శ్రీనివాస్, రాములు, కిష్టయ్య పాల్గొన్నారు.

ప్రశ్నపత్రాల లీకేజీ బీజేపీ రాజకీయ కుట్ర


మాట్లాడుతున్న మణికంఠరెడ్డి

భువనగిరిటౌన్: ప్రశ్నపత్రాల లీకేజీ బీజేపీ చేస్తున్న రాజకీయ కుట్ర అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆరోపించారు. బుధవారం భువనగిరిలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసమే బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల బాధ్యులు రెహమాన్, జిల్లా అధ్యక్షులు అభిలాష్, శాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

రామన్నపేట: మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించారు. మహిళలు జల బిందెలతో వచ్చి బొడ్రాయికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.